## విజయవాడ నగర పోలీస్ కమీషనర్ కార్యాలయము

**పత్రికా ప్రకటన** **తేది.20.07-2018.**

**టిప్పర్ లారీని అజాగ్రత్తగా నడిపి బైకును ఢీకొట్టిన కేసులో నిందితునికి జరిమాన**

విజయవాడ నగర పోలీస్ కమీషనరేట్‌లోని భవానీపురం పోలీస్‌స్టేషన్ పరిధిలో నమోదైన **క్రైం.నెం.380/2018, సెక్షన్ 337 ఐ.పి.సి.** కేసులో నిందితుడైన కృష్ణా జిల్లా, గుడివాడకు చెందిన పెద్దిబోయిన ఏడుకొండలు(60)కు ది.20.07.2018న 1వ స్పెషల్ మెట్రోపాలిటన్ మెజిస్ట్రేట్ కోర్టులో నేరం ఒప్పుకున్నందున రూ.500/-ల జరిమాని విధిస్తూ తీర్పునివ్వడం జరిగింది.

ఈ కేసుకు సంబంధించి కృష్ణాజిల్లా, కంచికచెర్లకు చెందిన తప్పిట రవి కుమార్(30) తనకు ఉన్నటువంటి ఎపి16డిజెడ్2483 నెంబరు గల బైకుపై ది.09.06.2018వ తేది ఉదయం 10.30 గంటల సమయంలో కరెంటు సామాను కొనుగోలు చేయటకు విజయవాడ వస్తుండగా భవానీపురం వెంకటేశ్వరా ఫౌండ్రీ వద్దకు వచ్చు సరికి ఎపి16టివి2641 నెంబరు గల టిప్పరు లారీని నడుపుతున్న పై నిందితుడు అతి వేగంగా అజాగ్రత్తగా తన టిప్పరు లారీతో బైకును ఢీకొట్టి కుమార్‌కు గాయలు అవడానికి కారకుడైనాడు.

జరిగిన ప్రమాదం గురించి భవానీపురం పోలీస్‌స్టేషన్‌లో ఇచ్చిన ఫిర్యాదుపై కేసు నమోదు చేసి దర్యాప్తు చేయడం జరిగింది. దర్యాప్తులో భాగంగా పై నిందితుడు ది.20.07.2018న 1వ స్పెషల్ మెట్రోపాలిటన్ మెజిస్ట్రేట్ కోర్టులో నేరం ఒప్పుకున్నందున మేజిస్ట్రేట్ శ్రీ జయరాజు గారు నిందితునకు రూ.500 జరిమానా విధిస్తూ తీర్పునివ్వడం జరిగింది.

---xx---